RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :11 సంచిక : 359 | మంగళవారం 14 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## ఆశా అంత్యక్రియల్లో పాల్గొన్న సినీ ప్రముఖులు

ఆశా భోస్లే గళ విన్యాసాలకు అభిమానులు కాని వారుండరు. ఒక్కసారి ఆశా గాత్రంతో స్నేహం చేస్తే చాలు ఆ మధురం మనల్ని వెంటాడుతూనే ఉంటుందని ప్రతీతి. ఆశా గళం నుండి జాలువారిన సినిమా గీతాలు, గజల్స్, భజన్స్, పాప్ సాంగ్స్, ఫోక్ సాంగ్స్, శాస్త్రీయ సంగీతం- అన్నీ భారతీయ సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

2



## హోర్ముజ్ జలసంధిపై ట్రంప్ హెచ్చరికలతో గ్లోబల్ ట్రేడ్‌పై చైనా ఆందోళన

ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి ) కేంద్రంగా అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ జలసంధిపై నౌకాదళ దిగ్బంధనాన్ని ప్రకటిస్తామని హెచ్చరించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది.

2




2

## మంగ్లీ కేసు: అడ్వకేట్ సుబ్బారావుకు డ్రంకెన్ టెస్ట్.. పోలీసులు ఏమన్నారంటే.?

: ప్రముఖ గాయని మంగ్లీ కేసులో బాధితుల తరపున ఫిర్యాదు ఇవ్వడానికి అడ్వకేట్ సుబ్బారావు పోలీస్ స్టేషన్‌కు ఈరోజు (సోమవారం) ఉదయం వచ్చా రు. ఈ క్రమంలో ఆయనకు పోలీసులు డ్రంకెన్ టెస్ట్ చేశారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ క్లారిటీ ఇచ్చారు.

## 21వ శతాబ్దం

# మహిళలదే..

### కొత్త చరిత్రను లిఖించనున్నాం

### పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట

### మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం

### చరిత్రాత్మక మార్పునకు నాందీ పలకాలి

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోం దని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సముచిత స్థానం కల్పించనుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు.

వార్త 2లో







## పోలింగ్ సెంటర్లలో బయోమెట్రిక్..

### కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు..

దొంగ ఓట్లను అరికట్టేందుకు పోలింగ్ స్టేషన్లలో ఫింగర్, ఐరిస్ బయోమెట్రిక్స్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకుడు, అడ్వకేట్ ఆశిష్ కుమార్ ఉపాధ్యాయ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై సోమవారం ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చీ తేల్చిచెప్పారు.

వార్త 2లో

## ఏ పార్టీతో పొత్తు

# పెట్టుకోం

### టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు

పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు.

2



## సమ్మెపై ఆలోచించండి..

# తొందరపడొద్దు

### మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్( స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.

2



## ఢిల్లీ, కేరళ టూర్లు ఆపి.. రైతుల కష్టాలపై

# రివ్యూ చేయ్యండి: హరీష్ ఫైర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి ఫైరయ్యారు. సిఎం రేవంత్.. ఢిల్లీ, కేరళ టూర్లు ఆపి రైతుల కష్టాల మీద రివ్యూ చేయాలన్నారు. సోమవారం(ఏప్రిల్ 13) సంగారెడ్డి నియోజకవర్గం, సదాశివపేట రైతు సేవా కేంద్రంలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని హరీష్ రావు సందర్శించి..రైతులతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏటిగడ్డ సంఘం తదితర గ్రామాల రైతులు తమ శనగలు కొనడం లేదని తమ దృష్టికి తీసుకురావడంతో, ఇక్కడి డీసీఎంఎస్



సెంటర్ కు రావడం జరిగిందని.. రైతులను, నిర్వాహకులను అడిగితే కోటా అయిపోయిందని చెబుతున్నారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వలేకపోతోందని విమర్శించారు. సకాలంలో రైతుబంధు ఇవ్వకపోగా.. కనీసం పండిన పంటను మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేదని, ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు గల్లీకి తక్కువ.. ఢిల్లీకి ఎక్కువ అన్నట్లుగా తయారయ్యారని ఎద్దేవా చేశారు. గాలి మోటార్లలో తిరుగుతూ కేరళ, ఢిల్లీ పర్యటనల్లో ఉన్న బిజీలో వారికి రైతుల కష్టాలు పట్టడం లేదని మండిపడ్డారు.

## సిఎం భార్యపై సంచలన ఆరోపణలు.. సుప్రీంను ఆశ్రయించిన ప్రభుత్వం

2



# పోలింగ్ సెంటర్లలో బయోమెట్రిక్..

## కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు..

**న్యూఢిల్లీ, అన్వేషనేత్రం ప్రతినిధి**

దొంగ ఓట్లను అరికట్టేందుకు పోలింగ్ స్టేషన్లలో ఫింగర్, ఐరిస్ బయోమెట్రిక్స్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకుడు, అడ్వకేట్ ఆశిష్ కుమార్ ఉపాధ్యాయ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై సోమవారం ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోలేమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చీ తేల్చిచెప్పారు. అయితే.. తదుపరి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకంటే ముందే బయోమెట్రిక్ అనుసరించడం సమంజసమేనా అనే అంశాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ మేరకు భారత ఎన్నికల సంఘంతో పాటు కేంద్రం, రాష్ట్రాలకు నోటీసులు జారీ చేశారు. మొదట ఈ పిటిషన్‌పై విచారణ జరపటానికి ధర్మాసనం అంగీకరించలేదు. ఎలక్షన్ కమిషన్ దగ్గరకు వెళ్లమని పిటిషనర్‌కు న్యాయమూర్తులు సూచించారు. తాను ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల గురించి మాట్లాడటం లేదని పిటిషనర్ తెలిపారు. దీంతో న్యాయమూర్తులు పటిషన్‌పై విచారణకు అంగీకరించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో బయోమెట్రిక్ విధానాన్ని అనుసరించవచ్చా లేదా అన్నదానిపై పరిశీలన చేయాలన్నారు.

# ఆశా అంత్యక్రియల్లో పాల్గొన్న సినీ ప్రముఖులు

**న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి**

ఆశా భోస్లే గళ విన్యాసాలకు అభిమానులు కాని వారుండరు. ఒక్కసారి ఆశా గాత్రంతో స్నేహం చేస్తే చాలు ఆ మధురం మనల్ని వెంటాడుతూనే ఉంటుందని ప్రతీతి. ఆశా గళం నుండి జాలువారిన సినిమా గీతాలు, గజల్స్, భజన్స్, పాప్ సాంగ్స్, ఫోక్ సాంగ్స్, శాస్త్రీయ సంగీతం– అన్నీ భారతీయ సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. 12000 పాటలు పాడి 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' లో చోటు దక్కించుకున్నారు ఆశా. మేరునగ సమానురాలయిన అక్క లతా మంగేష్కర్ గానవైభవం సాగుతూ ఉండగానే ఆశా తనదైన బాణీ పలికించడం విశేషం. అక్క ఛాయ నుండి బయటపడి తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించారు ఆశా. రెండు సార్లు ఉత్తమగాయనిగా నేషనల్ అవార్డు అందుకున్న ఆశా భోస్లే కీర్తి కిరీటంలో 'పద్మవిభూషణ్'తో పాటు పలు అవార్డులు రత్నాల్లా వెలుగుతూనే ఉన్నాయి. ఆ వెలుగును మనకు వదిలేసి మరలిరాని లోకాలకు తరలిపోయారు ఆశా. ఆమె పంచిన మధురాన్ని మననం చేసుకుంటూ అభిమానులు బాధను దిగమింగారు. భారతీయ సినిమా ప్రపంచంలో గానకోకిలగా రాజ్యమేలిన లతా మంగేష్కర్ చెల్లెలిగా ఆశా గానం ఆరంభమైంది. అయితే అక్క ప్రభావం తనపై పడకుండా జాగ్రత్త పడుతూనే ఆశా గళవిన్యాసాలు సాగాయి. అందుకు ఆమె భర్త గణపత్ రావ్ భోస్లే సహాయ సహకారాలు మరువలేనివి. ఇక ఓ.పి.నయ్యర్ స్వరకల్పనలో ఆశా గాత్రంలో జాలువారిన గీతాలు అభిమానులను కట్టిపడేశాయి. భోస్లే మరణానంతరం ప్రముఖ సంగీత దర్శకుడు ఆర్.డి. బర్మన్‌ను వివాహమాడిన తరువాత కూడా ఆశా భోస్లే గాన విన్యాసాలు సంగీతాభిమానులను పులకింప చేశాయి. కొన్ని పాటలు లతా మంగేష్కర్ కంటే ఆశా నే బాగా పాడగలదు అనే పేరూ సంపాదించారు. ఆశా అంత్యక్రియల్లో పాల్గొన్న సినీ ప్రముఖులు ఆమెతో తమ అనుబంధాన్ని తలచుకొని కన్నీరు మున్నీరయ్యారు. ఆశా భోస్లే – ఆర్డీ బర్మన్ కాంబోలో రూపొందిన అనేక గీతాలు ఈ నాటికీ అభిమానులను పులకింప చేస్తూనే ఉన్నాయి. దాసరి నారాయణరావు 'పాలు–నీళ్ళు'లో తొలిసారి తెలుగు పాట పాడిన ఆశా భోస్లే, తరువాత మరికొన్ని తెలుగు చిత్రాల్లోనూ తన గానంతో ఆకట్టుకున్నారు. వెంకటేశ్ 'పవిత్రబంధం' మూవీలో తెరపైనా కనిపించారు ఆశా. తన భర్త ఆర్డీ బర్మన్ బాణీల్లో రూపొందిన 'చిన్నికృష్ణుడు'లో బాలుతో కలసి పాడిన యుగళగీతం తనకెంతో ఇష్టమని చెప్పేవారామె. యావద్భారతంలోని సంగీతాభిమానులను దుఃఖసాగరంలో ముంచుతూ ఆశా దివికేగారు. ఆమె పాట మాత్రం మనతోనే ఉంది. ఆ మధురం మనకు ఆనందం పంచుతూనే ఉంటుంది.

# హోర్ముజ్ జలసంధిపై ట్రంప్ హెచ్చరికలతో గ్లోబల్ ట్రేడ్‌పై చైనా ఆందోళన

**న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి**

ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి ) కేంద్రంగా అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ జలసంధిపై నౌకాదళ దిగ్బంధనాన్ని ప్రకటిస్తామని హెచ్చరించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. దీనిపై చైనా తీవ్రంగా స్పందిస్తూ, అంతర్జాతీయ వాణిజ్యానికి ఆటంకం కలగకుండా అడ్డంకులు లేని మార్గాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చింది. ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలు విఫలం కావడంతో, ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ కఠిన నిర్ణయాల వైపు అడుగులు వేసిన సంగతి తెలిసిందే. ఇరాన్ ఓడ రేవులకు వెళ్లే లేదా అక్కడి నుంచి వచ్చే నౌకలను అడ్డుకుంటామని ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఇరాన్ అంతర్జాతీయ చమురు సరఫరాను అడ్డుకుంటూ ప్రపంచాన్ని బెదిరిస్తోందని ట్రంప్ ఆరోపిస్తున్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్ (జజుచీజావీ) ఇప్పటికే ఇరాన్ తీర ప్రాంతాల్లో దిగ్బంధనాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి గువో జియాకున్ బీజింగ్‌లో జరిగిన సమావేశంలో ఈ విషయంపై స్పందించారు. హోర్ముజ్ జలసంధి కేవలం ఒక ప్రాంతానికి సంబంధించినది కాదని, ఇది ప్రపంచ వాణిజ్యం , ఇంధన భద్రతకు వెన్నెముక అని పేర్కొన్నారు. ఉద్రిక్తతలు తగ్గించి, అన్ని పక్షాలు శాంతియుతంగా చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరాలో దాదాపు ఐదింట ఒక వంతు ఈ జలసంధి ద్వారానే జరుగుతుంది. ఒకవేళ ఇక్కడ దిగ్బంధనం జరిగితే చమురు ధరలు ఆకాశాన్ని తాకుతాయని, ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని చైనా హెచ్చరించింది. మరోవైపు, చైనా.. ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తోందన్న ఆరోపణల నేపథ్యంలో, ట్రంప్.. చైనాపై 50 శాతం టారిఫ్‌లు



విధిస్తామని బెదిరించారు. అదే సమయంలో, ఇరాన్ నుంచి చమురు కొనడం మానేస్తే, అమెరికా లేదా వెనిజులా నుంచి తక్కువ ధరకు చమురు సరఫరా చేస్తామని కూడా ట్రంప్ ఒక ఆఫర్ ఇచ్చారు. ప్రస్తుతం హోర్ముజ్ జలసంధిలో నెలకొన్న అనిశ్చితి వల్ల గ్లోబల్ మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. చైనా ఈ విషయంలో తలదూర్చడం వల్ల, రానున్న రోజుల్లో అమెరికా తన దిగ్బంధన నిర్ణయాన్ని ఎంతవరకు అమలు చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# 21వ శతాబ్దం మహిళలదే..

## కొత్త చరిత్రను లిఖించనున్నాం

## పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట

## మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం

## చరిత్రాత్మక మార్పునకు నాందీ పలకాలి

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి**

మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోం దని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సముచిత స్థానం కల్పించనుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలతో తెరపడనుందని మోదీ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు అంకితమని అన్నారు. 21వ శతాబ్దం మహిళలదేనని, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని సభాగౌరవం సమున్నత శిఖరాలకు చేరుకోబోతుందని అన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకూ మూడు రోజుల పాటు మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడిన సవరణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. 2029 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చితంగా



అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవ ుతుందని పేర్కొన్నారు. 'మహిళా సాధికారతా బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ 2029 నుంచి అమలు చేయాలనే ఏకగ్రీవ డిమాండ్ ఉంది. 2029 గడువును దృష్టిలో ఉంచుని దీనిపై సమగ్ర చర్చను ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చేపట్టనున్నాం' అని మోదీ తెలిపారు. పరస్పర సహకారం, పార్టిసిపేషన్‌తో ఈ పని నిర్వహించాలని తమ అభిమతమని, ఈసారి కూడా ప్రతి ఒక్కరి సమష్టి కృషితో మహిళా రిజర్వేషన్లతో నిర్వహించుకుందామని ప్రధాని ఇప్పటికే పిలుపునిచ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సవరణ బిల్లులను ఆమోదించాలని వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు మోదీ లేఖ రాశారు. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలని, చరిత్రాత్మక మార్పునకు నాందీ పలకాలని ఆ లేఖలో కోరారు.

# ఏ పార్టీతో పొత్తు పెట్టుకోం

## టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు

**నిర్మల్, అన్వేషనేత్రం ప్రతినిధి**

పొత్తులపై తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయం సాధించడాన్ని పురస్కరించుకుని నిర్మల్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. ఖానాపూర్‌లో బీఆర్ఎస్‌తో జరిగిన పొత్తు స్థానిక నాయకుల మధ్య మాత్రమే జరిగిందని.. పార్టీ స్థాయిలో కాదని వివరించారు. ఖానాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, పోలీసుల బలంతో గుండాయిజం చేసినా ప్రజలు బీజేపీకి మద్దతు ఇచ్చి పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ అధికారబలం ఖానాపూర్‌లో పనిచేయలేదని ఆయన పేర్కొన్నారు.

### సీఎం రేవంత్ వ్యాఖ్యలు బాధాకరం...

తలసరి ఆదాయం ఉంటేనే అసెంబ్లీ సీట్లు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని రాంచందర్ రావు విమర్శించారు. ఈ వ్యాఖ్యలు పేదవారిని, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని అణచివేయాలనే ఉద్దేశంతో చేసినట్లుగా ఉన్నాయని ఆయన అభిప్రాయ పడ్డారు. 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మహిళల హక్కుల గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ఏప్రిల్ 16న మహిళా రిజర్వేషన్ కోసం ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టనుందని తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు వెల్లడించారు.

# మంగ్లీ కేసు: అడ్వకేట్ సుబ్బారావుకు డ్రంకెన్ టెస్ట్.. పోలీసులు ఏమన్నారంటే.?

**హైదరాబాద్,**

: ప్రముఖ గాయని మంగ్లీ కేసులో బాధితుల తరపున ఫిర్యాదు ఇవ్వడానికి అడ్వకేట్ సుబ్బారావు పోలీస్ స్టేషన్‌కు ఈరోజు (సోమవారం) ఉదయం వచ్చా రు. ఈ క్రమంలో ఆయనకు పోలీసులు డ్రంకెన్ టెస్ట్ చేశారు. ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ క్లారిటీ ఇచ్చారు.

### డ్రంకెన్ టెస్టులో అడ్వకేట్ సుబ్బారావుకు 27 పాయింట్లు..

ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడారు. అడ్వకేట్ సుబ్బారావు మద్యం సేవించారనే అనుమానం తమకు వచ్చిందని.. అందులో భాగంగానే ఆయనకు డ్రంకెన్ టెస్ట్ నిర్వహించామని తెలిపారు. ఈ టెస్టులో ఆయనకు 27 పాయింట్లు వచ్చాయని వెల్లడించారు. ఆయన మద్యం సేవించి పోలీస్ స్టేషన్‌కు రావడంతో.. చర్యలు తీసుకునే విషయంపై పరిశీలిస్తామని అన్నారు. పోలీస్ స్టేషన్ పబ్లిక్ ప్రాపర్టీ.. పోలీస్ స్టేషన్‌కి వచ్చేవారికి కొన్ని నిబంధనలు వర్తిస్తాయని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు.

### ఆధారాలు ఇవ్వలేదు..

ప్రముఖ గాయని మంగ్లీ తనను బెదిరించారని అడ్వకేట్ సుబ్బారావు ఫిర్యాదు చేశారని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు. అతను ఇచ్చిన ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. అందుకు తగిన ఆధారాలు ఇవ్వాలని ఆయనకు సమాచారం ఇచ్చామని.. ఇప్పటికీ అడ్వకేట్ ఆధారాలు ఇవ్వలేదని అన్నారు. మంగ్లీ కూడా అడ్వకేట్ సుబ్బారావు తనపట్ల అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఫిర్యాదు చేశారని అన్నారు. ఆమె ఫిర్యాదుపై న్యాయస్థానం నుంచి అనుమతి వచ్చాక ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని స్పష్టం చేశారు.




# సమ్మెపై ఆలోచించండి.. తొందరపడొద్దు: మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్,**

తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమ్మెపై మంత్రి పొన్నం ప్రభాకర్( స్పందించారు. రెండు అంశాలపై ప్రభుత్వం కమిటీ వేసిందని తెలిపారు. కమిటీ నుంచి పూర్తి వివరాలు వచ్చిన తర్వాత కార్మికులకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ విలీనం, యూనియన్ అంశంపై కమిటీ వేసినట్లు తెలిపారు. మిగతా అంశాలు క్లియర్ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికులు ఆలోచించాలని.. తొందర పడవద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు. సమ్మెకు సిద్ధమవుతున్న ఆర్టీసీ కార్మికులు.. ఈరోజు సాయంత్రం 4 గంటలకు లేబర్ కమిషనర్‌తో చర్చలు జరపాలని నిర్ణయించారు. లేబర్ కమిషనర్ కార్యాలయం వద్దకు భారీగా ఆర్టీసీ కార్మికులు చేరుకోవాలని జేఏసీ పిలుపునిచ్చింది. చర్చల అనంతరం సమ్మె తేదీ ప్రకటించే అవకాశం ఉంది . ప్రభుత్వం తమ డిమాండ్లపై స్పందించకపోతే ఈనెల 20 నుంచి సమ్మెకు వెళ్లాలని ఆర్టీసీ కార్మికులు యోచిస్తున్నట్లు సమాచారం. మార్చి 13న యాజమాన్యానికి ఆర్టీసీ జేఏసీ సమ్మె నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే.

# సిఎం భార్యపై సంచలన ఆరోపణలు.. సుప్రీంను ఆశ్రయించిన ప్రభుత్వం

**న్యూఢిల్లీ:**

అస్సాం ముఖ్యంత్రి హిమంత బిశ్వా శర్మ భార్య రినీకీ శర్మపై కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా సంచలన అరోపణల కేసులో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పవన్ ఖేరాకు తాత్కాలిక ఉపశమనం కల్పిస్తూ తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వును సవాలు చేస్తూ అస్సాం ప్రభుత్వం సుప్రీంలో అప్పీల్ దాఖలు చేసింది.. పవన్ ఖేరాకు హైకోర్టు మంజూరు చేసిన వారం రోజుల ట్రాన్సిట్ ముందస్తు బెయిల్ రద్దు చేయాలని కోరింది. ఈ కేసును తక్షణమే విచారణకు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఎదుట బుధవారం నాడు విచారణ జరపాలని అభ్యర్థించింది. అస్సాం సిఎం హిమంత బిశ్వా శర్మ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి తనపై అస్సాంలో కేసు నమోదు కావడంతో, కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా అరెస్టు నుంచి రక్షణ కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఏప్రిల్ 5న, రినికి భూయాన్ శర్మ బహుళ పాస్‌పోర్టులు కలిగి ఉన్నారని, విదేశాలలో ఆస్తులు కలిగి ఉన్నారని ఖేరా ఆరోపించారు. ఏప్రిల్ 9న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోసం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వా శర్మ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో ఈ వివరాలు వెల్లడించలేదని కూడా ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదులో, ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రకటనలు చేసినందుకు సెక్షన్ 175, మోసానికి సంబంధించిన సెక్షన్ 318 వంటి భారతీయ న్యాయ సంహిత (దీచీూ)లోని పలు నిబంధనల కింద అభియోగాలు ఉన్నాయి. అయితే, తాను అరెస్టు అయ్యే అవకాశం ఉందనే ఆందోళనలతో ఖేరా ఏప్రిల్ 7న ముందస్తు బెయిల్ కోరుతూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌లో తన నివాస చిరునామాగా హైదరాబాద్‌ను పేర్కొంటూ, ఒకవేళ పోలీసులు తనపై చర్య తీసుకుంటే చట్టపరమైన రక్షణ కల్పించాలని అభ్యర్థించాడు.

# టెట్ 2026 నోటిఫికేషన్ విడుదల..

డిఎస్సి అభ్యర్థులకు గుడ్ న్యూస్. సోమవారం(ఏప్రిల్ 13) తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) 2026 నోటిఫికేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఆన్ లైన్ లో ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక, జూన్ 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు సబ్జెక్టుల వారిగా పరీక్షలు నిర్వహిస్తారు. ఈ పరీక్షలు కంప్యూటర్ అధారిత పద్ధతి(సిబిటి)లో నిర్వహిస్తారు.

# జనగామలో అంబేద్కర్ జ్ఞాన యాత్రలో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు..

జనగామ జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన









అంబేద్కర్ జ్ఞాన యాత్ర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు హాజరైన ఆమె, యాత్రలో భాగంగా అంబేద్కర్ ఆలోచనలు, సమాజానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు..ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. డా. బి.ఆర్. అంబేద్కర్ గారి సిద్ధాంతాలు సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాధాన్యతను ప్రతిబింబిస్తాయని అన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు..యాత్రలో పాల్గొన్న వైద్యులు, సామాజిక కార్యకర్తలు, యువజన ప్రతినిధులతో కలిసి ఆమె ముందుకు సాగుతూ, అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం సందర్భంగా అంబేద్కర్ జీవితం, సేవలపై అవగాహన కల్పించేలా పలు ప్రసంగాలు, చర్చలు నిర్వహించబడ్డాయి..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, వైద్యులు, మహిళా నాయకులు, విద్యార్థులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ జ్ఞాన యాత్ర ద్వారా సమాజంలో అవగాహన పెంపొందించేందుకు చేసిన ఈ ప్రయత్నాన్ని ఝాన్సి రాజేందర్ రెడ్డి గారు అభినందించారు..



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27 వ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో వారి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నివాళ్లు అర్పించారు. తెలుగు రాష్ట్రాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న నాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని ఈ సందర్భంగా సీఎం అన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ వరకు అన్ని పదవులకు వన్నె తెచ్చిన నేత అని ఆయన కొనియాడారు. శాసనసభ ఔనత్యాన్ని పెంపొందిస్తు హుందాగా ఆయన సభను నడిపిన తీరు శ్లాఘనీయమని ముఖ్యమంత్రి అన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు గారి జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ వేం నరేందర్ రెడ్డి,ఎంఎల్ ఏ సంజయ్.

తేదీ: 14-04-2026 న మంగళవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారి పర్యటన వివరాలు

జూలూరుపాడు మండల కేంద్రంలో ఉదయం 8:30 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలో పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తారు..వైరా మండల



కేంద్రం స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఉదయం 9:30 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం పాత సెంటర్ లో విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తారు.. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు 17వ వార్డు నందు ఉదయం 10:00 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నూతన విగ్రహ ప్రతిష్ట చేయుటకు భూమి పూజ శంకుస్థాపన మహోత్సవానికి హాజరవుతారు... ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు టిపిసిసి అధ్యక్షులు, డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు తో కలిసి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటారు...వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సాయంత్రం 04: 00 గంటలకు నియోజకవర్గంలో 2024-25 సంవత్సరానికి గాను దివ్యాంగులకు (ఉచితంగా) ఆధునిక మోటారు వాహనాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు... వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తారు...
గమనిక: కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు, సర్పంచులు, చైర్మన్లు, కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కాగలరని కోరు మనవి...
ప్రత్యేకమైన ఆహ్వానం
ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సకాలంలో హాజరు కాగలరని కోరు మనవి...
ఇట్లు
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

## ఎలక్ట్రికల్ వాహనాన్ని పరిశీలించిన కలెక్టర్

ఉండవెల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన యువకుడు బీచుపల్లి స్వయంగా తయారు చేసిన ఎలక్ట్రికల్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఐడిఓసీ వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా బీచుపల్లి ఎలక్ట్రికల్ వాహనాలను తయారు చేసేందుకు పరిశ్రమల శాఖ నుంచి తనకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా తయారు చేసిన ఎలక్ట్రికల్ వాహనం నాణ్యత, భద్రతను సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉందన్నారు. నిబంధనల ప్రకారం ఎలక్ట్రికల్ వాహన తయారీ అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. విధివిధానాలను అనుసరించి వాహనాల తయారీకి సహకారంపై పరిశీలించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వరగౌడ్ కు తెలిపారు.

## ప్రశాంతంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు.

జోగులాంబ గద్వాల జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.సోమవారం గద్వాల శారద పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుంచి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిబిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తో స్థానిక పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ సూపర్టిండెంట్ భాస్కర్, డిపార్ట్మెంట్ అధికారి విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అక్షయ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అక్షయ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం సోమవారం ఘనంగా సత్కరించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో ఇద్దరు విద్యార్థులు 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించారు. బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 995 మార్కులు సాధించామని, సీసీ ద్వితీయ సంవత్సరంలో 983 మార్కులు సాధించామని, ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 468 మార్కులు బైపిసి మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గానూ 36 మార్కులు సీఈసీ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 493 మార్కులు సాధించి రికార్డు కొట్టామని తెలిపారు. వీళ్లే కాకుండా 400 మార్కుల పైబడి 177 మంది విద్యార్థులు 900 మార్కులపైబడి 139 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు.మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు అత్యున్నత ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. ఈ అద్భుతమైన విజయం సాధించినందుకు కళాశాల కరస్పాండెంట్ వీరప్ప ప్రిన్సిపాల్ శ్రీశైలం డైరెక్టర్లు భానుచందర్ రెడ్డి రాజు గౌడ్ సుధాకర్ జోషి అధ్యాపక బృందం విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. అధ్యాపక బృందం మేనేజ్మెంట్ తరపున ప్రత్యేక సన్మానం తో పాటు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హైమావతి



కొండపాక మండలం దుద్దేడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 14న ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు, ఎస్ఎస్సీ--2026 బోర్డు మార్గదర్శకాల మేరకు ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన పరీక్షలను కూడా ఇదే విధంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఏప్రిల్ 15, 16 తేదీల్లో నిర్వహించనున్న లాంగ్వేజ్--1, లాంగ్వేజ్--2 పరీక్షలతో పదవతరగతి పరీక్షలు ముగిసిపోనున్నందున, అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేయాలని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పూర్తిగా నిషేధించాలని, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాత కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షా గదుల్లో ఎలాంటి పుస్తకాలు, చార్టులు లేకుండా పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## నిరంతరాయంగా 1.2 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి



సిద్ధిపేట నియోజకవర్గంలోని నంగనూరు మండలం నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఉత్పత్తిలో సరికొత్త మైలురాళ్లను అధిగమిస్తోంది.ఇటీవల సీఎం చేతుల మీదుగా ప్రారంభమైన ఫ్యాక్టరీ 22 రోజుల వ్యవధిలోనే మొత్తం 5,420 మెట్రిక్ టన్నుల ఎఫ్.ఎఫ్.బి ప్రాసెసింగ్‌ను పూర్తి చేసింది.గరిష్ట సామర్థ్యమైన రోజుకు 600 మెట్రిక్ టన్నుల ప్రాసెసింగ్‌ను సాధించడం విశేషం.కేవలం ప్రాసెసింగ్ మాత్రమే కాకుండా, ఫ్యాక్టరీలో 1.2 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కూడా సమర్థవంతంగా కొనసాగుతోంది.సిబ్బంది సమన్వయం,అంకితభావం వల్లే ఈ అద్భుతమైన పురోగతి సాధ్యమైందని యాజమాన్యం ప్రకటించింది.

## నూనె కుమార్ కు బి.పి మండల్ అవార్డు ప్రదానం



బిసి ల పితామహుడు, బిసి ల ఆరాధ్య దైవం, మాజీ బిసి కమిషన్ చైర్మన్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరి ప్రసాద్ మండల్ వర్ధంతి సందర్భంగా బహుజనుల రాజ్యాదికార సాధన సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఈరోజు బిసి లు మరియు వెనక బడిన తరగతుల సమస్యల పట్ల అను నిత్యము పోరాడుతున్న బి ఆర్ స్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ కు బి పి మండల్ అవార్డు ప్రధానం చేశారు.బి.పి. మండల్ అవార్డు అందుకున్నా నూనె కుమార్ యాదవ్ మాట్లాడుతూ బి పి మండల్ వర్ధంతి సందర్భంగా ఈరోజు హైదరాబాద్ లో నాకు బి పి మండల్ అవార్డు రావడం సంతోషం గా ఉంది అన్నారు.ఈ అవార్డు రావడంతో ఇంకా బాధ్యత పెరిగిందని ప్రజా సమస్యల పట్ల అనునిత్యం పోరాటం చేస్తూ బీసీల అభివృద్ధి కోసం అభ్యున్నతి కోసం రిజర్వేషన్ల కోసం తీవ్రంగా పోరాడుతామని అన్నారు.

## నేడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

భారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి పి. సాహితీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి జరుపుటకు ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె తెలిపారు. కావున యాదాద్రి భువనగిరి జిల్లా అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరియు దళిత సంఘాల, స్వచ్ఛంద సంస్థల, ప్రజాసంఘాల నాయకులు సకాలంలో హాజరై అంబేద్కర్ కు నివాళులు అర్పించాలని ఆమె కోరారు.



రేపు అనగా 14 -4 -2026 రోజున ఉదయం 9 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను వెంకట్ రెడ్డి నగర్ బస్టాండ్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుంది దీనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరవుతున్నారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అందరూ హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాండ్లు కార్యకర్తల కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ విభాగానికి చెందిన నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని మనవి చేస్తున్నాను

ఇట్లు
చేవెళ్ల బాలయ్య బాబు
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్స్ వార్డ్ మెంబర్

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును,నకిరేకల్ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారు గ్రామంలోని లబ్దిదారులు అయిన రావిటి రమేష్ గారికి అందజేశారు. ఈ కార్యక్రమ్ లో కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి, వెల్లంకి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిటిపాముల పెద్దలు, మండల పార్టీ నాయకులు మరియు వెల్లంకి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలుగొన్నారు.









నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మీా టీ షాప్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసి.,2).నకిరేకల్ పట్టణానికి చెందిన కందాల చంద్రశేఖర్ రెడ్డి గారు నూతనంగా నిర్మిస్తున్న పంక్షన్ హాల్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు



ఈరోజు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,త్రిపురారం మండలంలో,బొర్రాయపాలెం గ్రామం నందు 13 మే 2026 తేదీన జరగబోయే హనుమాన్ టెంపుల్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి గారిని ఆహ్వానించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

# రైతులకు అన్యాయం జరగకుండా చూసుకోవడం మా కాంగ్రెస్ ప్రభుత్వ విధానము











**యాదాద్రి భువనగిరి జిల్లా :-అన్వేషనేత్రం ప్రతినిధి**

రామన్నపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేద్రం మరియు నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసి...అనంతరం...జనంపల్లి, ఇస్కిల,కక్కిరేణి,కుంకుడుపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన..తరువాత రైతులను ఉద్దేశించి ప్రభుత్వ విప్, గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం మాట్లాడుతూ మా కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం ఎక్కడ కూడ రైతులకు అన్యాయం జరగకుండా చూసుకోవడం మా కాంగ్రెస్ ప్రభుత్వ విధానము అందుకని మీకు ఎ లాంటి ఇబ్బంది కలిగిన నా దృష్టికి తీసుక రావాలి దానిని వెంటనే పరిస్కరిస్తా ఫోన్ కూడ చేయొచ్చు సందేహపడొద్దు చివరి వడ్ల గింజ వరకు కొనిపించే బాధ్యత నాది మీరేం భయపడవద్దు ఈ కార్యక్రమంలోమార్కెట్ చైర్మెన్ భూక్యా నాయక్ మార్కెట్ వైస్ చైర్మెన్ సింగిరెడ్డి మల్లారెడ్డి అనేకమంది రైతులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు అధికారులు భారీ ఎత్తున ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు






నిత్య నూతన రాజ్యాంగాన్ని రచించి ప్రజల గుండెల్లో చితస్థాయిగా నిలిచిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తూ..
మీ..కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్యులు




ఏప్రిల్ 14 న.. ప్రపంచ పీడీత ప్రజల పండుగ : మానవ హక్కుల పోరాట పితామహుడు. ప్రపంచ మేధావి : భారత్ రాజ్యాంగ నిర్మాత. డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ గారి 135 వ జయంతి మహోత్సవం లను ఘనంగా నిర్వహించాలని పౌర సమాజానికి దళిత బహుజన పార్టీ (ఐదీూ) జాతీయ అధ్యక్షులు. వడ్లమూరి. కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా సభలు. సమావేశాలు. సెమినార్ లు. ర్యాలీ లు. జాతరలు. పలు సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని.. మరియు కేంద్ర మోడీషా =ూా. బీజేపీ సర్కార్ తలపెట్టిన ఐ=. అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగం ను రద్దు చేసే చర్యలుకు వ్యతిరేకంగా మనువాద దోపిడీ. మాఫియా పాలకులు పైన పోరాటం చేయాలనీ తెలిపారు. దేశ ప్రజల బౌషత్ కోసం.. ప్రధానూ గా దళిత బహుజన సమాజశీనకు మానవ హక్కులు సాధన కోసం తన జీవితం. తన కుటుంబం మొత్తం ఉన్నతమైన జీవితాన్ని త్యాగం చేసిన ఆ మహనీయుడు డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు అర్పించాలని కృష్ణ స్వరూప్ పిలుపు నిచ్చారు..



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

## తెలంగాణ రైతు సంఘం 24వ మహా సభలకు ఆహ్వానం




నల్లగొండ,అన్వేషనేత్రం,ఏప్రిల్ 13:

2026 ఏప్రిల్ 14 మంగళవారం నాడు తెలంగాణ రైతు సంఘం నల్లగొండ జిల్లా 24వ మహాసభలు ఉదయం 10:30 గంటలకు ఏచూరి గార్డెన్లో జరుగుతుంది.రైతు దేశానికి వెన్నెముక వంటివాడు,మనకు అన్నం పెట్టే అన్నదాత.ఎండనక, వాననక కష్టపడి పొలంలో పంటలు పండించి,దేశ ప్రజల ఆకలిని తీరుస్తాడు.రైతు శ్రమ వల్లనే మనకు ఆహారం,ముడిసరుకు లభిస్తుంది. ఆరు గాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు రైతుకు వెన్ను దన్నుగా ధైర్యం ఇవ్వటానికి ఈ సభలు నిర్వహించడం జరుగుతుంది.ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి సాగర్ గార్లతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి గారు హాజరవుతున్నారు. కావున తమరు తప్పక సకాలంలో రాగలరని కోరుచున్నాము.



అతిరథ మహారధులకు స్వాగతం సుస్వాగతం




## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ అన్వేషనేత్ర ఏప్రిల్ 13:

నేడు ఏప్రిల్ 14 మంగళవారం మన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా,, బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం,నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్,డీసీసీ అధ్యక్షులు పున్నా కైలాష్ నేత పాల్గొంటున్నారు.బహుజన నాయకులు, సామజికవేత్త డా,, రాజు అధ్యక్షతన అన్ని కుల సంఘాల, రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఉదయం 10:00 గంటలకు రాజీవ్ చౌక్ నుంచి బస్టాండ్ నందు గల అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ఉచిత బ్లెడ్ బ్యాంక్ నిర్వహించడం జరుగుతుంది.అనంతరం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో పెరుగన్నం పంపిణీ ప్రారంభించడం జరుగుతుంది.కావున మిర్యాలగూడ నియోజకవర్గ అన్ని కుల సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు,అంబేద్కర్ అభిమానులు,పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయగలరు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించకపోవడం అమానుషం

ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి రెడ్డి పై చర్యలు తీసుకోవాలి.. అఖిలపక్షం



శాలిగౌరారం మండల కేంద్రంలో జవీ= గార్డెన్ లో నిర్వహించిన దళిత రాజకీయ పార్టీల అఖిలపక్షం సమావేశంలో దీ=ూ రాష్ట్ర నాయకులు మామిడి సర్వయ్య గారు వీ=ూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ జూవీ సీనియర్ నాయకుడు సిరుపంగి రాములు దీజూ జిల్లా కాన్సిల్ మెంబర్ జమ్ము రమేష్ గార్లు మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జరిగినటువంటి మహనీయులైన డా బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి కార్యక్రమాన్ని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించకపోవడం అమానుషం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జవీ రేవంత్ రెడ్డి గారు గొప్పగా దళిత మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారంగా నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణలో లేదన్నారు గతంలో మహనీయుల జయంతులను మండలంలోని దళిత ప్రజా ప్రతినిధులను మరియు దళిత సంఘాల నాయకులను పిలిచే అన్వాయితీ ఉండేది. అలా కాకుండా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వీూజూ జ్యోతి లక్ష్మి గారు మహనీయులను అవమానించడం హ్య?యమైన చర్యగా అభివర్ణించారు అఖిలపక్షం సమావేశంలో దీ=ూ కార్మిక విభాగం మండల అధ్యక్షులు మామిడి రమేష్, వీ=ూ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ గౌడ సంఘం మాజీ అధ్యక్షులు కుంభం నర్సింహ్మా గౌడ్ మాదిగ,మాచర్ల ప్రతాప్ మాదిగ, బాకీ వెంకటయ్యమాదిగ , బట్ట శ్రీనివాస్ మాదిగ,మామిడి శివప్రసాద్, వేముల ఆంజనేయులు, దేవరకొండ శ్రీను, గద్దం శ్రీను, తాటిపాముల నర్సింహా, బట్ట రఘు, బట్ట లింగప్రసాద్,దీజూ మైనార్టీ నాయకుడు , షేక్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు....
సామాజిక ఉద్యమ నమస్కారాలతో.... –బోడ సునీల్ మాదిగవీ=ూ రాష్ట్ర ఉపాధ్యక్షులు





తేదీ 10 ఏప్రిల్ 20 26 నాడు మానకొండూరు మండలంలో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగినది ఇట్టి మండల స్థాయి సమావేశానికి లక్ష్మి రాజయ్య జిల్లా అధ్యక్షులు , అధ్యక్షత వహించి మండల సమావేశం ఏర్పాటు చేసి మండలాధ్యక్షులుగా రామంచ అంజయ్య గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మరియు ఎగ్జిక్యూటివ్ బాడీని ఎన్నుకోవడం జరిగినది ఈ సమావేశంలో మహిళా విభాగం నుండి జిల్లా అధ్యక్షురాలు చామంతి గారు మరియు ఆమె జిల్లా బాధ్యులు మహిళా నాయకురా నులు అందరూ పాల్గొన్నారు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు ఈ సమావేశంలో కలువల మల్లయ్య గారు మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు మన రాష్ట్ర నాయకులు మేడి పాపన్న గారి యొక్క నాయకత్వం గురించి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ అన్న గారి గ నాయకత్వం గురించి వివరించినారు అందరం కలిసికట్టుగా ఉండి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అన్ని మండలాలలో కమిటీలు వేసుకొని ఉద్యమాన్ని మేడి పాపన్న గారి నాయకత్వంలో సభలు సమావేశాలు జరుపుకోవాలని తెలియజేసినారు

తుంగతుర్తి నియోజకవర్గం



ఈరో సూర్యాపేట జిల్లా నాగారం మండలంలోని పస్తాల గ్రామంలో జరిగిన రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లితుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు పాల్గొన్నారు ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి కృషి జరుగుతున్నది. ఈ రోడ్డు ప్రారంభం, గ్రామస్తులకు మరింత సౌకర్యాన్ని అందించడమే కాకుండా, అభివృద్ధి పనులకు కొత్త దిశను నిర్దేశించనుంది. మండలంలో గ్రామ అభివృద్ధికి ఈ విధమైన కార్యక్రమాలు చాలా అవసర మవుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే గ్రామాలను అభివృద్ధి చేయగలదని ప్రజలు సంతోషం వ్యక్త పరిచారు ఇంకా గ్రామాలలో రోడ్ల స్వకర్యలు లేవో ఆ గ్రామాల వివరాలు స్థానిక నాయకులు మరియు ప్రజలు నాకు తెలిపాలి ఇ లాంటి వాటిని వెంటనే పరష్కరించి అందుబాటులో కి తేవాలని ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమానికి అహ్వానంగా భావించి వచ్చిన వారందరికీ ప్రాధమికంగా ధన్యవాదాలు తెలిపి, ఈ తరహా కార్యక్రమాలు కొనసాగించాలని ప్రజలకు ఇంకా ఎ లాంటి అవసరాలు ఉన్న తెలియజేయండి అని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ - అలైవ్ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, జెటిసి లు చంద్రశేఖర్ గౌడ్, రమేష్,శివ లింగయ్య,ఇతర ముఖ్య అధికారులు..
పొన్నం ప్రభాకర్, రాష్ట్ర మంత్రి
13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు రోడ్ సేఫ్టీ కోసం పోలీస్, రవాణా శాఖ ఖతీతీఅజవ –



ఖశ్రీఅజవ కార్యక్రమం చేపడుతున్నాం
రవాణా నిబంధనలు, ప్రమాదాలకు కారణాలు చర్చించి, వాటిని తగ్గించే చర్యలు తీసుకోవడానికి కార్యక్రమం చేపట్టాం పర్యావరణ పరిరక్షణ కోసం రవాణా శాఖ చర్యలు తీసుకుంటుందిట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలుకు చర్యలు తీసుకుంటుంది.. 6 రోజుల్లో అన్ని జిల్లాల్లో శాఖ పరంగా సమీక్షలు చేసుకుంటాంప్రమాదాల నివారణ, ప్రాణ నష్టం లేకుండా చూడటమే కార్యక్రమం లక్ష్యంఆక్సిడెంట్ అయిన గంటలో గోల్డెన్ అవర్ లో ఆస్పత్రిలో జాయిన్ చేస్తే.. రహవీర్ అవార్డ్ ఇస్తారుచెక్ పోస్టులు ఎత్తివేసి సంస్కరణలు తీసుకొచ్చాంఅన్ని స్కూళ్ళలో విద్యార్థులకు రవాణా నిబంధనలు వివరించేలా చర్యలు లో 30 ఏళ్ల సర్వీసు లో ఉండి, ఒక్క ఆక్సిడెంట్ కూడా చేయని వారికి సన్మానం చేయాలని నిర్ణయంరోడ్ సేఫ్టీ సమావేశాలు ప్రతీ జిల్లాలో నిర్వహించాలని ఆదేశంసమ్మె పై మంత్రి పొన్నం ప్రభాకర్
ప్రభుత్వంలో విలీనం అంశం కమిటీ దగ్గర ఉందిరెండు సమస్యలపై మినహా మిగతా అంశాలపై చర్చించడానికి సిద్ధం సిబ్బందికి సంబధించిన అంశాలు పరిస్కరిస్తాం
ప్రేరేపిత సమ్మెలకు వెళ్ళవద్దుపెండింగ్ ణూ ఇచ్చాం..ా=జ పై ఆలోచన చేస్తున్నాం





తుంగతుర్తి నియోజకవర్గం
ఈరోజు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం లో ఎమ్మెల్యే మందుల సామెల్ తన క్యాంప్ కార్యాలయం లో తుంగతుర్తి లోని 88 మంది కి తిరుమలగిరి లోని 67మందికి మద్దిరాల లోని 34 మందికి నూతనకల్ లోని 44 మందికి జాజిరెడ్డిగూడెంలో35 మందికి తుంగతుర్తి నియోజకవర్గం లో మండలాలకు సంబందించిన కళ్యాణ లక్ష్మి లభిదారుల కు మరియు షాది ముబారక్ లభిధి దారులకు చెక్కుల పంపిని కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా వెచ్చేసి లబ్ధిదారులకు చెక్కులు పంపిని చేసినారు ఈ మీటింగుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పార్టీ కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం
ఈరోజు నాగారం మండలం నాగారం బంగ్లా గ్రామం లో నూతనంగా నిర్మంచనున్న తహసీల్దార్ మరియు ఎంపిడివో కార్యాలయముల భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ విచ్చేసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం చెపుడుతూ ప్రజల యొద్దకు పాలనలా ఉన్నదని ప్రజలు ఈ అదుభతమైన ప్రోగ్రామ్ అని
సంతోషం వ్యకతంచేస్తూ అనేకమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు
దీనికి ముఖ్య అతిధిగా
తుంగతుర్తి శాసనసభ్యులుఏగౌరవ శ్రీ మందుల సామేలు

## తండ్రి లేకపోయినా ధైర్యంతో విజయాన్ని అందుకున్న జిల్లేపల్లి సాయిశ్రీ

నల్గొండ జిల్లా నిడమనూరు గ్రామానికి చెందిన విద్యార్థిని జిల్లేపల్లి సాయిశ్రీ ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూపులో 986 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచింది. చిన్నప్పుడే తండ్రిని కోల్పోయినా, తల్లి జిల్లేపల్లి సునీత ధైర్యంతో ముందడుగు వేస్తూ, కష్టించి అందిస్తున్న సహకారంతో సాయిశ్రీ బాధను జయించి, తన లక్ష్యంపై దృష్టి పెట్టి, ఈ అద్భుత విజయాన్ని సాధించింది.ఆర్థికంగా ఎంతో ఇబ్బంది ఉన్న సాయిశ్రీ విజయానికి ఆమె కష్టపడి చదవడంతో పాటు, తల్లి ప్రోత్సాహం ప్రధాన కారణాలు.ఈ సందర్భంగా స్థానికులు, ఉపాధ్యాయులు, బంధువులు ఆమెను అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి, అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.సంకల్పం ఉంటే పరిస్థితులు అడ్డు కాలేవు అనే మాటకు సాయిశ్రీ ఒక మంచి ఉదాహరణ.ఆమె విజయం ఇతర విద్యార్థినీ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది.



RNI.No. TELTEL/2010/32434

అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# ధోనీ రాకపై కోట్లాది మంది ఫ్యాన్స్ ఎదురుచూపు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న సీఎస్కే అభిమానులకు ధోనీ రాకపై నిరాశే ఎదురవుతోంది. ప్రస్తుత సీజన్లో జట్టు పేలవ ప్రదర్శన కనబరుస్తుండటంకో అందరి దృష్టంతా ఎంఎస్ ధోనీ ఫిట్‌నెస్‌పైనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ ధోనీ లభ్యత గురించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. గత 3 మ్యాచ్‌ల్లో వరుసగా ఓడిపోయిన సీఎస్కేకు ధోనీ లేకపోవడం పెద్ద లోటుగా కనిపిస్తోంది. 44 ఏళ్ల ఈ దిగ్గజ ఆటగాడు ఎప్పుడు మైదానంలోకి వస్తాడా అని కోట్లాది మంది ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు.సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ధోనీ ఇంకా తన గాయం నుంచి పూర్తిగా కోలుకోలేదు. "ఎంఎస్ ధోనీ కోలుకునే ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది.. అయితే ధోనీ మైదానంలోకి వచ్చే ఖచ్చితమైన సమయాన్ని ఇప్పుడే చెప్పలేమని.. దీనికి మరికొన్ని రోజులు పట్టవచ్చని సీఎస్కే సీఈవో చెప్పుకొచ్చారు. ప్రీ-సీజన్ క్యాంపులో ధోనీ మోకాలికి గాయమైందని.. అందుకే ఆయన ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదని సమాచారం. సీఎస్కే సీఈవో ప్రకటన ధోనీ రావడానికి మరింత ఆలస్యం కావచ్చని తెలుస్తోంది. ఇది సీఎస్కే అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది.ఎంఎస్ ధోనీ అందుబాటులో లేకపోయినప్పటికీ.. మరో కీలక ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ రీఎంట్రీపై జట్టు ఆశాభావంతో ఉంది. దక్షిణాఫ్రికాకు చెందిన ఈ యువ బ్యాటర్ గాయం కారణంగా గత కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే డెవాల్డ్ బ్రెవిస్ వేగంగా కోలుకుంటున్నాడని.. తదుపరి మ్యాచ్ లో డెవాల్డ్ బ్రెవిస్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉందని సీఎస్కే సీఈవో వెల్లడించారు. గత సీజన్లో డెవాల్డ్ బ్రెవిస్ 180 స్ట్రైక్ రేట్‌తో అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేయడంతో బ్రెవిస్ రాక జట్టు మిడిలార్డర్‌కు బలాన్ని ఇస్తుందని జట్టు యాజమాన్యం భావిస్తోంది. సీఎస్కే హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ కూడా డెవాల్డ్ బ్రెవిస్ రాకపై సానుకూలంగా స్పందించారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్ సందర్భంగా ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. బ్రెవిస్ తదుపరి పోరులో అందుబాటులో ఉంటాడని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. వరుస పరాజయాలతో పాయింట్ల పట్టికలో వెనుకబడిన చెన్నై సూపర్ కింగ్స్, ధోనీ లేని లోటును పూడ్చుకుంటూ తిరిగి విజయాల బాట పట్టాలని ప్రయత్నిస్తోంది. ఏది ఏమైనా, "తలా" ధోనీ మైదానంలో ఎప్పుడు కనిపిస్తాడనే ఉత్కంఠ మాత్రం కొనసాగుతూనే ఉంది.

# వైభవ్ బ్యాటింగ్‌కు పిచ్చోడినయ్యా..

## సూర్యవంశీపై పాండ్యా ప్రశంసల జల్లు

రాజస్థాన్ రాయల్స్ సిక్సర పిడుగు వైభవ్ సూర్యవంశీపై ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. 15 ఏళ్ల వయసులోనే అతను ఆడుతున్న ఫియర్‌లెస్ గేమ్ చూసి పిచ్చోడినయ్యానని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గౌహతి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 27 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను చిత్తు చేసింది.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. తమ ఓటమికి చెత్త బౌలింగే కారణమని అంగీకరించాడు. పవర్ ప్లేలో ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయాలేకపోయామని తెలిపాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పిన హార్దిక్.. భవిష్యత్తులో అతను ఇంతకంటే మెరుగ్గా రాణించాలని ఆకాంక్షించాడు. 'మా బౌలింగ్ వైఫల్యమే ఓటమికి కారణం. బ్యాటింగ్ ఏ మాత్రం కాదు. ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయలేకపోయాం. రాజస్థాన్ రాయల్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఈ ఓటమికి మా బౌలర్లు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. బౌలింగ్ యూనిట్‌గా మేం ఆశించిన స్థాయిలో రాణించలేదు. కానీ రాజస్థాన్ మాత్రం అద్భుతమైన క్రికెట్ ఆడింది. ఈ ఓటమికి బ్యాటింగ్ ఏ మాత్రం కారణం కాదు. ఈ ఓటమికి ఖచ్చితంగా మా బౌలింగ్ విభాగమే బాధ్యత వహించాలి. టీ20 క్రికెట్‌లో రెండు బంతులతో ఫలితం మారిపోతుంది. 27 పరుగుల తేడాతో ఓడిపోయామంటే.. ఐదు బంతులు మంచిగా వేయాల్సింది. అలా వేసి ఉంటే ఐదు సిక్సర్లు వచ్చేవి కావు. మేం సరైన బంతులు వేసి ఉంటే కచ్చితంగా ఈ మ్యాచ్ గెలిచేవాళ్లం. కానీ రాజస్థాన్ ఓపెనర్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను లాగేసుకున్నారు. ఆ తర్వాత మేం ఎంత ప్రయత్నించినా విజయం దక్కలేదు. 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ నిర్భయంగా ఆడటం చూసి షాకయ్యాను. ఈ మ్యాచ్‌కు సిద్ధమయ్యేటప్పుడు అతని గురించి మేం మాట్లాడుకున్నాం. అతను బ్యాటింగ్ చేసినా విధానం.. ఫియర్‌లెస్ గేమ్, షాట్ సెలెక్షన్ అద్భుతం.. అమోఘం. భవిష్యత్తులో అతను ఇంకా మెరుగ్గా రాణించాలని కోరుకుంటున్నాను. ఈ మ్యాచ్‌లో చేసిన తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని తదుపరి మ్యాచ్‌కు సిద్ధమవుతాం. రేపు ఉదయం సూర్యుడు ఉదయించినట్లే మేం కూడా పుంజుకుంటాం. మా తప్పులను సరిదిద్దుకొని ఆర్‌సీబీతో తదుపరి మ్యాచ్‌కు సిద్ధమవుతాం.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్లకు 150 పరుగుల భారీ స్కోర్ చేసింది. యశస్వి జైస్వాల్(32 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(14 బంతుల్లో ఫోర్, 5 సిక్స్‌లతో 39) దూకుడుగా ఆడాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో అల్లా మొహమ్మద్ గజన్‌ఫర్(2/21) రెండు వికెట్లు తీయగా.. శార్దూల్ ఠాకూర్ ఒక వికెట్ పడగొట్టాడు.బుమ్రా, బౌల్ట్, హార్దిక్, దీపక్ చాహర్ తీవ్రంగా నిరాశపర్చారు.





RNI.No. TELTEL/2010/32434

అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA



# కథలో బలం లేకున్నా కథనంలో కొత్తదనం

అడివి శేష్ డబుల్ హ్యాట్రిక్ విజయాలతో జోరు మీదున్నారు. పైగా 'మేజర్'తో జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నాడు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'డెకాయిట్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి. హరిదాస్ (అడివి శేష్) ఓ హత్య కేసులో 13 ఏళ్లుగా జైలు జీవితం అనుభవిస్తుంటాడు. ఓరోజు తనని కడప జైలు నుంచి మారుస్తుండగా పోలీసుల నుంచి తప్పించు కుంటాడు. దీనికోసం ఇషాద్ భాయ్ (అతుల్ కులకర్ణి) అతనికి సాయం చేస్తాడు. హరి అలా తప్పించుకోగానే తనని దుబాయ్ పంపేందుకు అన్ని ఏర్పాట్లు చేయగా.. దానికోసం ఇంకా రూ.60లక్షలకు పైగా డబ్బు అవసరమవుతుంది. అయితే అతను దుబాయ్‌కి వెళ్లేలోపు తనకు అవసరమైన డబ్బు సంపాదించడంతో పాటు మరో పని కూడా చేయాలనుకుంటాడు. తనని జైలు పాలయ్యేలా చేసిన తన మాజీ ప్రేయసి సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్)పై పగ తీర్చుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈక్రమంలోనే ఆమెను వెతుక్కుంటూ ఇంటికెళ్లగా ఓ ఆరేళ్ల కూతురి తల్లిగా దర్శనమిస్తుంది సరస్వతి. ఆమె భర్త భాస్కర్ (వైభవ్) తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలై ఉంటాడు. తన ప్రాణాలు కాపాడాలంటే ఆమెకు రూ.1కోటి డబ్బు అవసరం. ఆమె పరిస్థితిని చూసిన హరి.. తన ఆర్థిక అవసరాన్ని అడ్డం పెట్టుకునే దెబ్బ కొట్టాలని ఓ ప్రణాళిక రచిస్తాడు.

# డెకాయిట్..అడవి శేష్ కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శన

అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్ 'డెకాయిట్' శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ నేపథ్యంలో నేచురల్ స్టార్ నాని ఈ చిత్రంపై ప్రశంసల వర్షం కురిపించాడు. అడివి శేష్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ ప్రదర్శన అని, 'డెకాయిట్' ఒక నిజమైన బ్లాక్ బస్టర్ అని ఎక్స్ వేదికగా కొనియడారు. 'డెకాయిట్' సినిమా ప్రీమియర్ చూసిన అనంతరం నాని తన ఎక్స్ ఖాతాలో స్పందిస్తూ, 'డెకాయిట్.. ఒక నిజమైన బ్లాక్ బస్టర్! ఈ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను అస్సలు మిస్ కావద్దు. అడివి శేష్ అద్భుతంగా నటించాడు, తన కెరీర్‌లో ఇదే బెస్ట్ పెర్ఫార్మెన్స్. అడివి శేష్‌కు, రచయిత అబ్బూరి రవి గారికి, స్క్రీన్ ప్లే విభాగానికి నా అభినందనలు అని నాని పేర్కొన్నారు. అలాగే హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ, 'మృణాల్.. ఈ పాత్రలో నువ్వు చాలా అందంగా లీనమైపోయావు. నీ ఖాతాలో మరో గొప్ప సినిమా చేరింది' అని ప్రశంసించారు. చిత్ర దర్శకుడు షనీల్ డియో పనితీరును, సంగీతాన్ని మరియు విజువల్స్‌ను నాని ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. నిర్మాత సుప్రియ యార్లగడ్డ ఈ ఏడాదిలోనే ఒక అద్భుతమైన చిత్రాన్ని నిర్మించారని నాని కొనియాడారు. నాని చేసిన పోస్ట్‌పై అడివి శేష్ స్పందిస్తూ, థాంక్యూ సో మచ్ బిగ్ బ్రో. మీ రివ్యూ చూశాక మా టీమ్ అంతా చాలా ఉత్సాహంగా ఉన్నారు. మీ మాటలు నాకు ఎంతో ప్రత్యేకం. నిజంగా నా మనసు నిండిపోయిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమాకు ప్రీమియర్ నుంచే పాజిటివ్ రివ్యూలు వస్తుండటంతో 'డెకాయిట్' బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.



# నటుడు ప్రభాస్ లెజెండ్ దురంధర్ దర్శకుడు ఆదిత్యధర్ కితాబు

బాలీవుడ్ సెన్సేషన్ డైరెక్టర్ ఆదిత్య ధర్ మన రెబల్ స్టార్ ప్రభాస్ కు 'లెజెండ్' అంటూ కితాబిచ్చేశారు. రెబల్ స్టార్.. ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ ఇవి ప్రభాస్ ను ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే పేర్లు. ఈశ్వర్ తో మొదలైన ప్రభాస్ జర్నీ నేడు దేశం గర్వించే రేంజ్ కు చేరుకుంది. కానీ మన డార్లింగ్ చాలా సింపుల్ గా కూల్ గా ఉంటాడు తప్ప స్టార్‌డమ్ గురించి ఎప్పుడూ గొప్పలు చెప్పుకోరు. ఎంతటి వారైనా ప్రభాస్ తో కలిసి వర్క్ చేసారంటే ప్రేమలో పడిపోవాల్సిందే. తాజాగా ఇటీవల సందీప్ రెడ్డి వంగాతో కలిసి 'ధురంధర్ 2' సినిమాను వీక్షించారు ప్రభాస్. అయితే, సినిమా చూసి సైలెంట్‌గానే వెళ్ళిపోయాడు డార్లింగ్. కనీసం సోషల్ మీడియాలో రివ్యూ కూడా ఇవ్వలేదు. కానీ, ఆ సినిమా



దర్శకుడు ఆదిత్య ధర్ స్పందించిన తీరు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా చేసిన పోస్ట్‌కు రిప్లై ఇచ్చిన ఆదిత్య.. 'ది లెజెండ్ ప్రభాస్ సర్‌కి నా ప్రేమను తెలియజేయండి' అంటూ ట్వీట్ చేశారు. ఇక్కడి నుంచి సోషల్ మీడియాలో లెజెండ్ ప్రభాస్ ట్యాగ్స్ ఓ రేంజ్‌లో ట్రెండ్ అవుతున్నాయి. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఆయనను 'ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్' అనే బిరుదు ఇచ్చారు. ఇప్పుడు మరో సంచలన దర్శకుడు ఆదిత్య ధర్ ఏకంగా 'ది లెజెండ్' అని ట్యాగ్ ఇవ్వడంతో.. రెబల్ స్టార్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నారు. ఆదిత్య ధర్ లాంటి దర్శకులు ప్రభాస్ పట్ల చూపిస్తున్న ఈ గౌరవం చూస్తుంటే, ఆయన కేవలం ఒక నటుడు మాత్రమే కాదు, ఇండియన్ సినిమాకు ఒక బ్రాండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434